www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 మార్చి 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



సమస్యల పరిష్కారానికి 'ఒఎన్‌జిసి' అంగీకారం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గోపవరం గ్రామంలో రూ.కోటి వ్యయంతో సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణానికి ఒఎన్‌జిసి అధికారులు గ్రామస్తుల సమక్షంలో అంగీకారం తెలిపారు. గ్రామ సమస్యలు పరిష్కరించాలంటూ గత నెల 22న గ్రామస్తులు ఒఎన్‌జిసి వాహనాలను అడ్డుకున్నారు. ఈ విషయమై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఒఎన్‌జిసి అధికారులు చర్చలు జరిపారు. అనంతరం గోపవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంచె బుల్లియ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, అమలాపురం రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ జె.వెంకటేశ్వరరావు సమక్షంలో అభివృద్ధి విషయాలను వెల్లడించారు. దీంతో ఒఎన్‌జిసి వాహనాల రాకపోకలకు గోపవరం గ్రామస్తులు అంగీకరించారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలు చోట్ల సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.

మండపేట కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలువపువ్వు సెంటర్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం పేదలకు ఇచ్చే సబ్సిడీలకు కోత పెడుతూ, కార్పొరేట్ కొమ్ము కాస్తోందన్నారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరల తగ్గింపుకు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రూ.50, వాణిజ్య సిలిండర్ రూ.350 పెంచడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 సంవత్సరాల క్రితం వరకు రూ.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1155 కు పెరిగిందన్నారు. ప్రభుత్వం సబ్సిడీ జమను రెండు సంవత్సరాల నుంచి నిలిపివేసిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్.రాణి, దేవి, కుమారి, నరేంద్ర కుమార్, రాజు, కొండ, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్ర రావు డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సాయిబాబా గుడి సమీపంలో జాతీయ రహదారిపై నిరసించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందన్నారు. ఇప్పటికే గృహ వినియోగానికి సబ్సిడీ కింద ఇచ్చే సిలిండర్ల సంఖ్య కుదించారని మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాడి శ్రీరామమూర్తి,బళ్ల పర్వతాలు, గోగి సిద్దార్థ పలువురు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శుక్రవారం ముమ్మిడివరం మండలం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండల తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని, నిత్యావసర వస్తువులు నియంత్రించాలని మహిళలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకరణ ఉపసంహ రించుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ముమ్మిడివరం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, సిపిఎం సీనియర్ నాయకులు పాము బాలయ్య మాట్లాడుతూ కేంద్రం గ్యాస్ ధరను పెంచి ప్రజలపై భారాల మోపింది అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నిమ్మకాయల వెంకటేష్, కోశాధికారి ఇందిరా, సిపిఎం నాయకులు వీర రాఘవులు, గణేష్, తాతాజీ, కెవిపిఎస్ నాయకులు యు.ప్రసాద్, పి.బాలకృష్ణ, కార్య కార్తలు వెంకటలక్ష్మి, బొమ్మి రామారావు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని జిల్లా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం బండారు లంక గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వసంత కుమార్ మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో బీర వెంకట్రావు, సరెళ్ళ మేరి, వెంకాయమ్మ, పార్వతి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, దంగేటి లక్ష్మి,రాజు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకులు, వంటగ్యాస్ తదితర వాటి ధరలు విపరీతంగా పెంచాయని సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగారత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలంటూ సిఐటియు వివిధ రంగాల కార్మికులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలోఅందజేశారు. కార్యక్రమంలో రామసీత, మరియమ్మ, సుభాషిణి, సుబ్బలక్ష్మి, నేదునూరి పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



రాజోలులో జాతీయ రహదారిపై నిరసన

ఐద్వా ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-అమలాపురం

ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని అమలాపురం పట్టణంలో కార్మిక నగర్ మార్కెట్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి కేంద్రం ఈ పెరుగుదలను ఉపసంహ రించుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. కార్యక్రమంలో జిల్లా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎండి. హమిదునిష, టి.నాగ వరలక్ష్మి, ఎం.సీతారత్నం , సోమాలమ్మ, దుర్గాదేవి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం మండలం బండారు లంకలో సిపిఎం ఆధ్వర్యంలో..



ఉప్పలగుప్తంలో వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు



అమలాపురం పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

మెరుగైన వైద్య సేవల కోసం చర్యలు

ప్రజాశక్తి -అమలాపురం

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షే మ శాఖల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం అందించేందుకు స్పెషలిస్ట్ వైద్యులు కొరత ఉన్నచోట్ల పార్ట్ టైం విధానం లో రోజువారీగా రూ.8 వేల వంతున గౌరవ వేతనం చెల్లింపు విధానంలో స్పెషలిస్ట్ వైద్యులను నియమిస్తామని, ఆసక్తి ఉన్న ప్రసూతి, చిన్నపిల్లల స్పెషలిస్ట్ వైద్యులు, ప్రైవేట్ రంగం లో ఉన్న వారు జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి వారిని సంప్రదించాలన్నారు. మండలాల వారీగా ఇరు శాఖలకు సంబంధించి కంటి వెలుగు, ఆయుష్మాన్ భారత్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమం లో డిఎం అండ్ హెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పీడీ సత్యవాణి, మున్సిపల్ కమిషనర్లు కె.శ్రీకాంత్ రెడ్డి, లోవరాజు సిడిపిఒలు వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

ప్రజాశక్తి-అమలాపురం

కొబ్బరి ముడి సరుకుతో విలువ ఆధారిత పరిశ్రమలు స్థాపనకు సహాయక సంఘాల గ్రూపులు, ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ముందుకు రావాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమ స్థాపనకై ప్రాథమిక ఓరియంటేషన్ కార్య క్రమంపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఎస్ఎస్‌జి మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులతో నిర్వహించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ స్థానికంగా లభించే కొబ్బరి ఆధారంగా క్వాయర్ పరిశ్రమలు మినహా కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమ స్థాపనకై అన్ని విధాల రాయితీలతో యూనిట్ నెలకొల్పేకొనేందుకు చేయూతను అందిస్తామన్నారు. అదేవిధంగా ఉత్పత్తి చేసిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలకు మార్కెటింగ్ సౌలభ్యం కల్పించడంలో పూర్తిగా ప్రభుత్వపరంగా చర్య లు తీసుకుంటామన్నారు. రైతు మిత్ర రూరల్ టెక్నాలజీ పార్క్ కన్వీనర్ అడ్డాల గోపాలకష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కూడా రాయితీలతో ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డ్వాక్రా సంఘాలు కొబ్బరి రైతులు యూ నిట్లు స్థాపనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయంగా కూడా కొబ్బరి పదార్థాలకు మంచి డిమాండ్ ఉందని, ఈ తరుణంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు స్థాపించి జీవనోపాధి మెరుగు పరుచు కోవాలని ఆయన సూచించారు. చిన్న తరహా పరి శ్రమల అభివద్ధి బ్యాంకు ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవలనే మామిడి కుదురులో యూనిట్ల గ్రౌండ్కు చర్యలు చేపట్టాలని కౌన్సిలింగు, మిషన్ డెమో, శిక్షణలు తదితర అంశాలపై అవగాహన కూడా పెంపొందించామన్నారు. రూ.లక్ష వరకు యూనిట్ ఎంపిక చేసుకో వచ్చని చిన్న చిన్న యూనిట్లు పెడితే ఎక్కువ మందికి ఉపాధి అవకా శాలు దొరుకుతా యని సూచించారు. కార్యక్ర మంలో రైతు మిత్ర రూరల్ టెక్నాలజీ పార్క్ సభ్యులు ఉద్దరాజు ప్రసాదరాజు, డిపిఎం అన్నపూర్ణ, డ్వాక్రా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ప్రవీణ్‌ప్రకాష్

వసతి గృహం పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి సమీకృత వసతి గృహాన్ని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.

వృద్ధునికి పింఛను అందజేత

ప్రజాశక్తి-మండపేట


మండలంలోని తాపేశ్వరం గ్రామానికి చెందిన వృద్ధుడు పంపన వెంకటరావుకు పింఛను ఇచ్చేందుకు శుక్రవారం వాలంటీర్ అతడి ఇంటికి వెళ్లాడు. అతడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని బంధువులు చెప్పారు8. ఆపదలో ఉన్న అతనికి పింఛను అందించి తన వంతు సహాయ సహకారాలు అందించాలని దృక్పథంతో కొరివి శిరీష కాకినాడ వెళ్లి పింఛను అందజేశాడు.

మాజీ స్పీకర్ బాలయోగికి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

లోక్‌సభ మాజీ స్పీకర్ జియంసి.బాలయోగి వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. వివరాలు ఇవి..

అమలాపురం నల్లవంతెన సమీపంలోని బాలయోగి ఘాట్‌లో వర్ధంతి నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బాలయోగి అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలయోగి సేవలు,కోనసీమ అభివృద్ధికి వేసిన బాటలు మరువలేనవని పలువురు నాయకులు అన్నారు. బాలయోగి కుమారుడు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జియం హరీష్ బాలయోగి మాట్లాడుతూ కోనసీమ అభివృద్ధికి దోహదపడే కోటిపల్లి - నరసాపురం రైల్వే ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా పోరాటం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, నిమ్మకాయల జగ్గయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** బాలయోగి వర్ధంతి సందర్భంగా రాజోలులోని వివేకానంద మనో మానసిక కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ మాట్లాడుతూ బాలయోగి దళితుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో తెలుగునాడు అంగనవాడీ డ్వాక్రా సాధికారిక పార్లమెంటరీ అధ్యక్షురాలు మోకా పార్వతీ, షేక్ ఇస్మాయిల్ పలువురు పాల్గొన్నారు. **రామచంద్రపురం** బాలయోగి వర్ధంతి సందర్భంగా రామచంద్రాపురం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, కొత్తపల్లి శ్రీనివాసరావు, పంపన శీను ,కొసన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** బాలయోగి వర్ధంతి సందర్భంగా కాట్రేనికొన గేట్ సెంటర్ లో బాలయోగి విగ్రహానికి మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు నాగిడి నాగేశ్వర రావు, టిడిపి నాయకులు నడింపల్లి సుబ్బరాజు, ఆకాశం శ్రీనివాస్, జొన్నాడ రాజారావు, సుధా బాబురావు, చెల్లి సురేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **అంబాజీపేట** బాలయోగి సేవలు చిరస్మరణీయమని జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు పేర్కొన్నారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులుపూలమాలలు వేశారు. మండల పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు, వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డొక్కానాథ్‌బాబు, బొంతు పెదబాబు, గణపతి వీర రాఘవులు, గూడాల ఫణి, దొమ్మేటి శ్యామ్, రవణం రాము, చిన్నం విజయారావు, ఎన్‌వి.సుబ్బారావు, ముచ్చర్ల సాయి, సంసాని పెద్దిరాజు,షేర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** బాలయోగి వర్ధంతి ని టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో గొల్లవిల్లిలో ఘనంగా నిర్వహించారు.బాలయోగి చిత్రపటానికి మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు కార్యక్రమంలో తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, టిడిపి నాయకులు అడబాల సత్యనారాయణ,లంకే భీమరాజు, గొలకోటి సత్తిరాజు,పెయ్యల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** కె.జగన్నాథపురం గ్రామంలోఉమామహేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బాలయోగి వర్ధంతి సంస్మరణ సభ జిఎంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంగుమళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి , జెడ్‌పిటిసి మాజీ సభ్యురాలు గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి శ్రేణులు



అమలాపురంలో బాలయోగి విగ్రహానికి నాయకుల నివాళి



గొల్లవిల్లిలో బాలయోగి చిత్రపటం వద్ద నాయకుల నివాళి




ఇజ్రాయిల్‌తో మడికి వైసిపి నేతలు

బొమ్మి ఇజ్రాయిల్‌కు అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి అభ్యర్థి బొమి ఇజ్రాయిల్ ను అల్లవరం మండలంలోని గోడి లంకలో ఆయన నివాసంలో మండలంలోని మడికికి చెందిన పలువురు వైసిపి నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అయనకు అభినందనలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో యనమదల నాగేశ్వరరావు, యు.సుందరవిజయం, ఉండ్రాసపు యోహాను, అయినవిల్లి అర్జున్, అనంతవరపు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



17 మంది విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట హైస్కూలో పదవతరగతి విద్యార్థినులకు స్పోర్ట్స్ మార్కులు ఉంటాయని పిఇటి ఎ.సూర్యకుమారి ఆధ్వర్యంలో మిట్ట మధ్యాహ్నం మండుటెండలో పాఠశాల గ్రౌండ్లో పరుగు నిర్వహించారు. అయితే ఎండ తీవ్రత కారణంగా 20 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని స్థానిక పిహెచ్‌సికి తీసుకువచ్చారు. వైద్యాధికారి వి.గౌతమి మాట్లాడుతూ అస్వస్థతకు గురైన వారిలో 17 మందికి చికిత్స నిర్వహించి అవసరమైన వారికి సెలెన్ ఎక్కించామన్నారు. వారి ఆరోగ్యం బాగుందని ఇంటికి పంపించడం జరిగిం దన్నారు. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు వైద్యాధికారి, అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు, దొమ్మేటి సత్యమోహన్, ఎంపిడిఒ ఐ.రత్నంరాజు, హైస్కూల్ హెచ్ఎం బీర హనుమంతరావు, కామిశెట్టి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



అస్వస్థతకు గురైన విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ఎస్.యానాం పర్రలో చేపల మృత్యువాత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తీర గ్రామమైన ఎస్.యానాం పర్ర భూముల్లో నాలుగు రోజులుగా చేపలు మృత్యువాత పడుతున్నాయి. చేపలు మృత్యువాత పడుతుండడానికి గల కారణాలను మత్స్యకారులు కూడా చెప్పలేకపోతున్నారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాలు ఈ పర్ర భూముల్లో వేటాడుకుని జీవనం సాగిస్తుంటారు. ఇటీవల చిన్న చేపల నుంచి పెద్ద చేపల వరకూ నీటిపై తేలిపోయి చనిపోతున్నాయని అంటున్నారు. తమ జీవనాధారమైన పర్ర భూముల్లో చేపలు మృత్యువాత పడుతుండడం తమ జీవనోపాధికి గండిపడుతుందని వాపోతున్నారు.నీటిపై తేలుతున్న చేపలను మత్స్యకారులు మోచేతి వలలతో వేటాడుకుంటున్నారు. దీనిపై ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. పర్ర భూమిని ఆనుకొని ఉన్న రవ్వ ఆన్ షోర్ ప్లాంట్ యాజమాన్యమైన వేదాంత కెయిర్న్ అధికారులు వచ్చి పరిస్థితి చూసి తమ ప్లాంటుకు చేపల మృత్యువాత పడటానికి ఏమాత్రం సంబంధం లేదని తెలిపినట్టు మత్స్యకార నాయకుడు లంకే భీమరాజు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తమ జీవనోపాధికి గండిపడుతున్న చేపల మృత్యువాత పడడానికి గల కారణాలను పరిశోధించాలని స్థానిక మత్స్యకారులు కోరుతున్నారు.



చనిపోయిన చేపలు

వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో ఉన్న వేణుగోపాలస్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవంలో అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా ఆలయ ఇఒ ఎఎస్‌బిజి.రామ లింగం ఆధ్వర్యంలో పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు తనయుడు పథ్వీరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ కట్టా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అంగరలో స్వామివారి రథోత్సవం

తహశీల్దార్‌కు అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

తహశీల్దాగా బాధ్యతలు చేపట్టిన ఐపి.శెట్టిని శుక్రవారం ఆయన కార్యాలయంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, నేత నెక్కింటి వెంకట రాయుడు, గొడితి వెంకన్న, దొండపాటి చంటి, మోటూరి సురేష్, తమ్మన కృష్ణ తదితరులు ఉన్నారు.



తహశీల్దార్ శెట్టిని అభినందిస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి.. రాజమహేంద్రవరానికి చెందిన లేగా దుర్గాప్రసాద్(34) గురువారం రాత్రి రాజమహేంద్రవరం నుంచి తన అత్తగారి ఇంటికి గోకవరం వస్తున్నాడు. మార్గమధ్యలో బావాజీపేట వద్ద గల హెచ్‌పిసిఎల్ బంకు సమీపంలో బైకు అదుపుతప్పి ఒక మట్టి గుట్టకు గుద్దుకుని దుర్గాప్రసాద్ తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. గోకవరం ఎఎస్ఐ శ్రీనివాస్ రావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటి పనిలో చేరి.. బంగారం చోరీ

ప్రజాశక్తి-నిడదవోలు

ఇంటి పనిలో చేరిన మహిళ 13 కాసుల బంగారు వస్తువులు చోరీ చేసిన ఘటన నిడదవోలులో గురువారం చోటుచేసుకుంది. నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజు తెలిపిన వివరాలివి.. నిడదవోలు శాంతినగర్‌లో కుమారుడు సిహెచ్.శ్రీనివాస్ తో కలిసి నిడదవోలు కరూర్ వైశ్య బ్యాంక్ వెనుక జయలక్ష్మి నివసిస్తున్నారు. గురువారం ఉదయం కొవ్వూరు యస్‌బిఐలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు శ్రీనివాస్ వెళ్లారు. అనంతరం పని చేస్తానంటూ వచ్చిన గుర్తు తెలియని మహిళను జయలక్ష్మి ఇంటిపనిలో పెట్టుకుంది. సాయంత్రం వరకు పని చేసిన మహిళ మొదటిగా మత్తు మందు కలిపిన జ్యూస్‌ను జయలక్ష్మి కి ఇవ్వగా ఆమె తాగింది. అయితే మత్తు సరిగా ఎక్కక పోవడంతో రెండోసారి మత్తుమందు కలిపిన తాగునీరు జయలక్ష్మికి తాగించింది. అనంంతరం ఆమె మత్తులోకి జారుకుంది. అనంతరం పనిచేయడానికి వచ్చిన మహిళ 13 కాసుల జయలక్ష్మి మెడలోని రెండు పేటల బంగారు గొలుసు, రెండు బంగారు గాజులు దొంగలించుకుని పారి పోయిందని ఎస్ఐ శుక్రవారం తెలిపారు. కుమారుడు సిహెచ్. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు నిడదవోలు ఎస్ఐ కేసు నమోదుచేశారు.

బాలిక అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని గుడిగూడెం గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు. ఈనెల 2న గుడిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి వచ్చారు. ఈ సమయానికి టెన్త్ చదివి ఇంటి వద్దనే ఉంటున్న బాలిక రెండవ తేదీ ఉదయం నుంచి కనిపించడం లేదు. ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామ శివారు పొలాల్లో గురువారం రాత్రి పేకాట స్థావరం పై పోలీసులకు అందిన సమాచారంలో దాడి చేశారు. ఈ దాడిలో పదిమందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి, రూ.75 వేలు స్వాధీనం చేసుకున్నట్లు నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

చోరి కేసుల్లో వ్యక్తికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-మండపేట

మోటర్ సైకిల్, టివి, నగదు చోరీల కేసుల్లో వ్యక్తికి 6 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. 2022 ఏడాదిలో స్థానిక విజయలక్ష్మి నగర్‌లోని బి.ఫిట్‌జిమ్, గాంధీనగర్‌లో మోటర్ సైకిల్, టివి, నగదు చోరీ కావడంతో భాదితులు పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు వేర్వేరు కేసులు నమోదు చేసిన ఎస్ఐ ఎం.అశోక్ పట్టణంలోని శ్రీనగర్‌కు చెందిన రాయుడు దుర్గారావును అదుపులోనికి వస్తువులను రికవరీ చేసి నిందితునిడిని కోర్టులో హాజరుపరచగా ఎపిపి వి.శ్రీరాములు వాదించగా, ఆలమూరు జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ డాక్టర్ కె.దీప దైవకప శుక్రవారం నిందితునికి రెండు కేసుల్లో 3 నెలలు, రూ.1000 చొప్పున 6 నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

లిక్కర్ క్వాటర్ బాటిల్స్ అక్రమంగా కలిగి ఉండి, వాటిని అధిక ధరలకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం కాకినాడ టూ టౌన్ లాండ్ ఆర్డర్ పోలీసులు కాకినాడ విముక్తి కాలనీకి చెందిన విశ్వాల కిషోర్, విశ్వాల అవినాష్‌లను అదుపులోకి తీసుకుని, ఎనిమిది బాట్లిళ్లు స్వాధీనం చేసుకుని వీరిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరిపై గతంలో గంజాయి అమ్మకం, ఇతర కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వీరికి 14 రోజుల పాటు కాకినాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్ విధించింది.

రెండు తాటాకిళ్లు దగ్ధం

- రూ.మూడు లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం బురద కోట గిరిజన గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు ముర్ల సత్యవతి, మాడెం కష్ణ తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం తెల్లవారుజామున సంభవించడంతో ఇంట్లోని సామగ్రి ఎక్కడదిక్కడ వదిలి ప్రాణ భయంతో పరుగులు తీశామన్నారు. సుమారు మూడు లక్షలు మేర ఆస్తి నష్టం సంభవించింది అని తెలిపారు. నిలువ నీడ లేకుండా రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జెఎన్‌టియుకె చెస్ టీమ్‌కు దిలీప్

ప్రజాశక్తి - గండేపల్లి



నాగ దిలీప్

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇఇఇ థర్డ్ ఇయర్ విద్యార్థి జి.నాగ దిలీప్ జె,.ఎన్.టి.యు.కె చెస్ టీమ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చెన్నై ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలో ఈ నెల 10 నుండి 13 వరకు జరగనున్న సౌత్ జోన్ కాంపిటీషన్‌లో జె.ఎన్.టి.యు.కె తరపున దిలీప్ ఆడనున్నట్లు తెలిపారు. నాగదిలీప్‌కు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి అభినందించి దిలీప్‌కు రూ.5000 బహుమతి అందించారు. ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, పీజికల్ డైరెక్టర్. సి. హెచ్. మురళీ మోహన్ దిలీప్‌ను అభినందించారు.

యానాం వార్తలు

'రుంగ్ట' చర్చలు సఫలం

- సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - యానాం



రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్ యాజమాన్యంతో కార్మికులు

యానాం నియోజక వర్గ అడవి పోలంలో రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా కొనసాగుతున్న పోరాటంలో కార్మికులు విజయం సాధించారు. ఈ మేరకు యానాం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జాయింట్ మీటింగ్‌లో నాలుగు గంటల పాటు జరిగిన చర్చలలో భాగంగా యాజమాన్యం కార్మికుల మధ్య చర్చలు సఫలీకతమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు ఇంక్రిమెంట్లు 9 శాతం నుండి 28 శాతానికి, బోనస్‌లు 8.33 నుండి 12 శాతం పెంచడం జరిగిందన్నారు. కార్మికులకు కావలసిన సదుపా యాలు ఏర్పాటు చేయడానికి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. వీటన్నిటికీ సంబంధించి అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ డి దయానితి సమక్షంలో ఇటు యాజమాన్యానికి అటు కార్మికులకు మేలు జరిగేలా ఒప్పంద పత్రాలు రాసుకున్నట్టు తెలిపారు. కార్మికులు ఐక్యతగా పోరాడాలని పోరాడితే కచ్చితంగా విజయం సాధిస్తామని ఈ సందర్భంగా కార్మికులకు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మధుబాబు, దాసు, రాజశేఖర్, సోమరాజు,శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలయోగికి ఘన నివాళి



బాలియోగి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా యానాం సమాచార శాఖ ఆధ్వర్యంలో స్థానిక మినీ సివిల్ స్టేషన్ సమీపంలో జిఎంసి బాలయోగి విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రఘునాయి గమ్, ఎస్ఐ శేరు నూకరాజు, రేకాడి నాగేశ్వర రావు పూల మాలలతో నివాళులర్పించారు.

ప్రభుత్వ తీరుతో ఎంఎల్ఎ హక్కులకు భంగం

- అన్నాడిఎంకె మాజీ ఎంఎల్ఎ మణికందన్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి సీఎం ఇచ్చిన నామినేటెడ్ పదవిని పెట్టుకుని యానాం నియోజక వర్గం నుంచి ఎన్నికైన శాసనసభ్యుడిని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు వేధించడం తగదని, ఎంఎల్ఎ హక్కులకు భంగం కలిగించేల ప్రభుత్వం వ్యవహరిస్తోందని శుక్రవారం పుదుచ్చేరి అన్నాడిఎంకె డిప్యూటీ సెక్రటరీ వైయాపురి మణికందన్ ఒక ప్రకటనలో విమర్శించారు. యానాం నియోజక వర్గంలో ఎంఎల్‌గా పోటీచేసి ఓడిపోయారని ప్రజాతీర్పును ఆయన మనస్ఫూర్తిగా అంగీకరించడం లేదన్నారు. మల్లాడికి ఢిల్లీ ప్రత్యేకప్రతినిధిగా పదవిని కట్టబెడితే ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లారని, ఎలాంటి పథకాలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. స్వతంత్ర ఎంఎల్ఎ ప్రాథమిక హక్కులను కాలరాయడనికే ఆయన పదవిని వినియోగించు కుంటున్నారు. ఎంఎల్ఎ వేదికపై ఉండగా ఒక మాజీ మంత్రితో పింఛన్ ధ్రువీకరణపత్రాలను అందజేయడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. అనైతిక రాజకీయ విధ్వంసాన్ని ఆపాలంటూ ఎల్జీ తమిళసైకు విన్నవించినట్లు తెలిపారు. కళ్ల ముందే తన హక్కును లాక్కోవడం చూసి స్వతంత్ర ఎంఎల్ఎ ప్రశ్నించారన్నారు. ఈ గలాటా చేయడానికి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిని నియమించారా పుదుచ్చేరి ప్రభుత్వ కూటమిలో భాగమైన బిజెపికి మద్దతిస్తున్న స్వతంత్ర ఎంఎల్ఎకు ఈ దుస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బేటీ బచావో - బేటీ పడావో

యానాం గిరియంపేట పెరియర్ కామరాజర్ ప్రభుత్వ పాఠశాలలలో హెచ్ఎం దేంగేటి త్రిమూర్తుల అధ్యక్షతన బేటీ బచావో బేటీ పఢావో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు వంటల పోటీలు,ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్ ఏ ఓ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ బహుమతులు ప్రదానం చేశారు.



రవికి అభినందన తెలుపుతున్న ఎంఎల్‌సి పద్మశ్రీ, శేషారెడ్డి

రవికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, చేయూత సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవి కుమార్ గౌరవ డాక్టరేట్‌కి ఎంపిక అయినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, చేయూత సంస్థ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రవికుమార్ దశాబ్ద కాలానికి పైగా ఉద్యోగం చేస్తూ వ్యక్తిగతంగా తన సొంత నిధులతో సమాజానికి అనేక సేవలు చేయడమే కాకుండా చేయూత సంస్థని ఏర్పాటు విబిన్న రంగాలలో దాతల సహాయంతో, తన బృందం ద్వారా సమజానికి అందించిన పలు రకాల సేవలను గుర్తించి 'సామాజక సేవ రంగంలో' ఏషియన్ వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ ఈ నెల 25వ తేదీన కర్ణాటక రాష్ట్రం హొసూర్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ లక్ష్మి రాజ్యం, శృతి రెడ్డి, సుగుణ రెడ్డి, నారాయణ, భాస్కర్ రెడ్డి, చేయూత సంస్థ కార్యదర్శి అలీం పలువురు రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పెదపట్నం, నగరం, మొగల కుదురు, గ్రామాలలో జెఎసి కన్వీనర్ జక్కంపూడి అధ్యక్షతన శుక్రవారం గహ సారదులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. సంక్షేమ పథకాలను అర్హులకు పూర్తి స్థాయిలో అందించేలా సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులు శ్రమించా లన్నారు. కార్యక్రమంలో కొమ్మల రాము, కడి శ్రీనివాస్, కొప్పిశెట్టి హెమ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. నగర పంచాయతీ పరిదిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ప్రభుత్వం అధ్యాపకులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ప్రభాకర్ బృందం ఎంఎల్ఎ పొన్నాడను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాలలో విద్యార్థుల తరగతులకు అనుగుణమైన సదుపాయాలు లేనందున, జూనియర్ కళాశాలలో షిఫ్ట్ పద్ధతిలో తరగతులు నిర్వహించుకునే విధంగా ఉన్నతాధికారులు నుండి అనుమతులు మంజూరు చేయించాలని కోరారు. సమస్యలనూ ఎంఎల్ఎ సతీష్ కుమార్ కళాశాల్లో వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు.

వినియోగదారుల చట్టంపై మ్యాగజైన్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మిరపకాయల వీధిలోని 4,5 వార్డుల సచివాలయంలో వినియోగదారుల చట్టంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి వినియోగదారుల చట్టాలపై మ్యాగజైన్లను పంపిణీ చేశారు. ఎక్స్‌పైరీ డేట్ చూసి మందులు కొనుగోలు చేయాలని, ఐదు కిలోమీటర్ల లోపు గ్యాస్ బండ డెలివరీకి అదనపు చార్జీలు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. వినియోగదారులు మోసాలకు గురైతే జిల్లా, రాష్ట్ర కమిషన్‌ల ద్వారా న్యాయం పొందవచ్చని సూర్యనారాయణమూర్తి వివరించారు. సదస్సులో సచివాలయం కార్యదర్శి డివిఎస్ మూర్తి, సంఘం సభ్యులు కెవివి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యాన తోటల సాగుకు సబ్సిడీ

ప్రజాశక్తి-సామర్లకో రూరల్

ఎంపి ఎంఐపి ద్వారా ఎవరైనా రైతులు ఉద్యాన తోటలకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వేసుకోవాలి అనుకుంటే 5 ఎకరాలు లోపు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలు పైన 70శాతం సబ్సిడీ, 10 ఎకరాలు ఆ పైనా 50శాతం సబ్సిడీ రైతులకు ఇస్తామని ఉద్యాన శాఖ అధికారి ఎన్. సుజాత తెలిపారు. సామర్లకోట మండలంలో పనసపాడు గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి సుజాత అధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ తోటబడి కార్యక్రమంలో భాగంగా మల్లెతోటలో సమగ్ర సస్య రక్షణ గురించి రైతులకు వివరించారు ఉద్యాన శాఖ ద్వారా వేపనూనె, ట్రైకోడేర్మా విరిడి, పాస్ఫోబ్యాక్టీరియా, అజాటో బ్యాక్టీరియా, మైక్రో న్యూట్రాన్స్ మల్టీకె (13-0-45) మొ, ఉత్పత్తులను రైతులకు అందజేశారు. కూరగాయ తోటలు, పందిరి తోటలు వేసుకునే రైతులకు ఒక ఎకరా పొలానికి పందిరి, ట్రెల్లిస్, మల్చింగ్, విత్తనాలకు సబంధించిన బిల్లు తీసుకుని రైతు భరోసా కేంద్రలలో సమర్పించి నట్లయితే అధికారులు క్షేత్ర సందర్శన చేసిన తరువాత ఒక ఎకరాకు రూ.8000 ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందజేస్తారన్నారు. విఎఎ ఎంవివి రమణ, రైతులు పడాల రాము, పడాల బుచ్చిబాబు, పడాల శేఖర్, దాసు తదితర రైతులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడులతో నవధాన్యాల సాగు

ప్రజాశక్తి - పెద్దాపురం

నవధాన్యాల సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు అధికాదాయం పొందవచ్చునినవధాన్యాల సాగు డివిజనల్ ట్రైనర్ గంగరాజు రైతులకు సూచించారు. పెద్దాపురం మండలం తిరుపతి, చెదలాడ గ్రామాలలో శుక్రవారం నవధాన్యాల సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో వివరించారు. ఖరీఫ్ పంటకు 45 రోజులు ముందు 18 నుంచి 30 అకాల విత్తనా లతో ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ పద్ధతిలో వెద జల్లుకుని చివరి దుక్కులో లేదా దమ్ములో కలియదున్నాలన్నారు. దీనివల్ల భూముల్లో ఉన్న వానపాములు, సూక్ష్మజీవులు, 50 రకాల సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూసారం పెరుగుతుందన్నారు. ఈ సదస్సులలో చదలాడ సర్పంచ్ ఒబిలి శెట్టి పెద్దకాపు, తిరుపతి విఏఏ టి రమాదేవి, చెదలాడ విఏఏ కే ఉదయకుమార్, సెక్రటరీలు బి.ఈశ్వరరావు, భార్గవ, ఎల్ విజయ లక్ష్మి, అప్పలస్వామి, కె.సూర్యలక్ష్మి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు .

నాలుగేళ్లలో పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి- కరప

వైసీపీ పరిపాలనలో నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు అన్నారు. శుక్రవారం నడకుదురు గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యానారాయణమూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ విధ్వంస, అరాచకాలపై టిడిపి ముద్రించిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బుంగ సింహాద్రి గుల్లిపల్లి శ్రీనివాస్ యాసలపు విష్ణు సింగంపల్లి రామకృష్ణ పిల్లి రాముడు వాసంశెట్టి కృష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు, పంపన కన్నారావు, రెడ్డి సత్యానారాయణ, గంజా రాంబాబు, పడమటి వీరబాబు, మిరపల ప్రకాష్, మద్దూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

లౌడ్ స్పీకర్లకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-కొత్తపేట

జాతరలు, పండుగలు, వివాహది శుభకార్యములు, క్రైస్తవ సభలు, సమావేశాల కొరకు లౌడ్ స్పీకర్లు ఉపయోగించే నిర్వాహకులు పోలీసుల అనుమతి పొందాల్సిందే అని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించేవారు రోజుకు రూ.100 చొప్పున బ్యాంకులోగాని లేదా గుర్తింపు పొందిన మీ సేవ, ఇ సేవ లేదా జిరాక్స్ సెంటర్లలో ముందుగా చలానా చెల్లించి సంబంధిత సబ్ డివిజనలో పోలీసు అధికారి అనుమతి పర్మిషన్ పొందాలన్నారు. లేకపోతే పోలీసులు తీసుకును చర్యలకు బాధ్యుల వుతారన్నారు. అదేవిధంగా జాతరలు, పండుఃగలు, వివాహ శుభ కార్య జరిగే సమయంలో ఏవిధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపైన, నిర్వాహకుల పైనా చర్యలు తీసుకుంటా రన్నారు. ముఖ్యంగా ఊరేగిం పుల సమ యంలో యువత మోటారు సైకిళ్ల సైలెన్సర్లను తీసి ఇతరులకు ఆటంకం కలిగించే విధంగా పెద్ద శబ్దములు చేసినా, అటువంటి వాహనములను మోటారు వెహికల్ యాక్టు ప్రకారం స్వాధీనం చేసు కుని వాటిపై చట్టరీత్యా చర్యతీసుకుంటామన్నారు.

చిర్రయనాంలో స్థల పరిశీలన

ప్రజాశక్తి-కాట్రేనికోన

తీర ప్రాంత గ్రామమైన చిర్రయానాం గ్రామంలో ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్న భూమిని అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని యుపి స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆయన వెంట తహశీల్దార్ బండి మత్యుంజయరావు, ఆర్ఐ జి.సత్యవేణి, విఆర్ఒ వెంకటేశ్వర రావు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, ఇంట ర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రినిపాల్ పి.పద్మావతి తెలిపారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం పొందుపరిచిన లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ఈనెల 24 వరకు జరుగుతుందని, ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.